1941





SARMA M.S

ప్రతిభా వారి

# శ్రీ పార్వతీ పరిణయము

## FOR BOOKING

HINDI

Anath Ashram
Punjab Lancers
Gulsanovar
Jungle Queen
Anoka Prem
Ghunghatwali
Dr. Madurika

TELUGU

PARVATHI KALYANAM (Coloured)
TENALI RAMAKRISHNA (Coloured)

*Carbons, Film Cement. Film & Projector Oils*

**MODERN FILM CIRCUIT,**
Kingsway, Secunderabad.

---

## యూనియన్ లైఫ్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్

ఉత్తమమైన పట్టాలను, ఉదారమైన ఏజన్సీ కాంట్రాక్టులను
ఒసగుతూ, అందరికీ న్యాయం ఒనగూర్చుతుంది
సాధారణ ప్రజలుమొదలు సంస్థానాధీశులవరకు అందరి ప్రోద్బలాన్ని
చూరగొన్న అభ్యుదయకరమైన ఈ జీవభీమా సంస్థలో చేరండి.

**అగ్ని, నౌకా భీమా వ్యవహారాలు**
**కూడా నిర్వహిస్తారు**

హెడ్ ఆఫీసు
ఫోర్, బొంబాయి

మేనేజింగ్ డైరెక్టర్
జె. ఎం. అభావి

మీరు ఈ క్రిందివారిని సంప్రదించండి :
వి. బాలకృష్ణన్,
బ్రాంచి సెక్రిటరీ,
138, కింగ్స్వే, సికందరాబాదు.

భారత దేశం అంతటా, బ్రిటిష్ తూర్పు ఆఫ్రికాలోను,
సింహళంలోను శాఖలు కలవు

# పార్వతీ కళ్యాణము

## నిర్మాతలు

| | | |
|---|---|---|
| డైరెక్టరు | ... | ఘంటసాల బలరామయ్య |
| అసోసియేట్ డైరెక్టరు | ... | ఇ. యస్. యన్. మూర్తి |
| అసిస్టెంటు డైరెక్టరు | ... | పి. వి. మాణిక్యం |
| ఫోటోగ్రాఫీ | ... | జి. బడ్సావలె |
| సౌండు | ... | ఎ. కె. మనవాళన్ |
| మ్యూజిక్ డైరెక్టరు | ... | ఓగిరాల రామచంద్రరావు |
| ఆర్టు డైరెక్టరు | ... | టి. వి. యస్. శర్మ |
| ఎడిటరు | ... | పి. వి. మాణిక్యం |
| కవి | ... | కవికోకిల దువ్వూరు రామిరెడ్డి |
| పాటలు | ... | దైతా గోపాలం |
| డ్యాన్సు | ... | కులకర్ణి శ్రీనివాస్ బి.ఎ. |
| ఆర్కెస్ట్రా | ... | హెచ్. యం. వి. కంపెనీ |
| ప్రొడక్షన్ చీఫ్ | ... | వెన్నెలగంటి కోటేశ్వరరావు |

స్టూడియో

**వేల్ పిక్చర్సు, మద్రాసు.**

## నటీనటులు

| | |
|---|---|
| జి. రాధాకృష్ణయ్య | శివుడు |
| పి. సత్యనారాయణ | నారదుడు |
| పి. సుబ్బారావు | హిమవంతుడు |
| జి. శేషాచలం | మన్మథుడు |
| కె. శ్రీనివాసరావు | ఇంద్రుడు |
| జె. భరతశాస్త్రి | విష్ణు |
| బి. ప్రభాకరరావు | బ్రహ్మ |
| జి. రామయ్య | నంది |
| ఇ. సుందరామయ్య | వశిష్ఠుడు |
| యస్. కొళందవేలు | యుద్ధవీరుడు |
| ఆర్. నటేశం | సోమయాజి |
| డి. లక్ష్మయ్య చౌదరి | తారకుడు |
| ఏ. రామబ్రహ్మం, జె. శ్రీనివాసరావు, కె. కృష్ణప్ప, జి. వి. కె. నాయుడు | ప్రమదగణము |
| శాంతకుమారి | పార్వతి |
| లక్ష్మీదేవి | మేనక |
| కమలాదేవి | జయ |
| విజయ | విజయ |
| వెంకటగిరి | రతీదేవి |
| సరోజ | చిన్న పార్వతి |
| కృష్ణాబాయి | ఊర్వశి |

# పార్వతీ కళ్యాణము

## కథా సంగ్రహము

ఆదియందు చరాచరంబుల యభివృద్ధికొరకు, బ్రహ్మ స్త్రీ సృష్టి చేయజాలక శివునిగూర్చి తపమాచరింపగా, పరమేశ్వరుడు తనశరీరభాగము నుండి యొక దేవీ మూర్తిని సృజించి ఆమెనొక యంశముచే దక్షునకు తనయయై జన్మించుమని అజ్ఞాపించెను. కాలప్రవాహమున దక్షు డధికార గర్వముచే శివ విరోధియయ్యెను. దక్షయజ్ఞము ధ్వంసమైనది. తండ్రి తనకు గావించిన యవమానమును భరింపజాలక దాక్షాయణి తన శరీరమును పరిత్యజించెను. శివుడు మహారుద్రుడై సతిదేహమును భుజముపై నిడుకొని ప్రళయతాండవము చేయసాగెను. లోకము లంధకార బంధురములై విలయాసన్నము సూచించెను. బ్రహ్మ, విష్ణు, నారదాదులు భయకంపి లై, ఏమి చేయుటకునుతోచక, శివునినుండి శక్తిని వేరుచేయుటకై విష్ణుచక్రమును పంపిరి. సతీదేహము విభేదింపబడినది. శంకరుడు శక్తిని కోల్పోయినవాడై అస్థిరచిత్తముతో పోవుచుండెను. శివునుండి విభేదింపబడిని సతి తక్షణమే అగ్నితోకలసి జ్యోతిరూపమున అతని వెన్నంటి పోవుచుండెను. శివుడు పోయి పోయి హిమవత్ప్రాంతముచేరి అచ్చటి శీతల ప్రశాంత వాతావరణమునకు కొంత శాంతిజెంది, అచ్చటనే తపమాచరింప నిశ్చయించెను.

జ్యోతి రూపముననున్న సతీదేవి, సంతానమునకై తపము చేయుచున్న హిమవంతుని ముందుపడి పంచభూతములతో కలిసి శిశురూపము దాల్చెను. హిమవంతు డమితానందముతో ఆమెనుగైకొని ముద్దుగా పెంచుకొనుచుండెను.

బ్రహ్మ వరప్రభావమున తారకుడను రాక్షసుడు త్రిలోకములజయించి స్వర్గలోక మాక్రమించుకొని దేవతలను బాధించుచుండెను. రాజ్యభ్రష్టులైన దేవేంద్రాదులు, తారకుని దుండగములకు తాళజాలక, బ్రహ్మదేవుని తారకునకు తానొసగిన వరములను ఉపసంహరించుకొనినగాని, ముల్లోకములకు కీడుతొలగదని ప్రార్థించిరి. విషవృక్షమునైనను తాబెంచి తానరుకుట ధర్మము కాదనియు, శివతేజస్సంభూతుడగు ప్రవీరుడు తప్ప వేరితరులు ఆ దురాత్ముని వధింపజాలరనియు, అందులకు శివపార్వతుల సంయోగమునకై ప్రయత్నింపుడని వారికి చెప్పిపంపెను.

పార్వతి బాల్యముననే ఆటలయందును పాటలయందును శివధ్యానపరాయణయై యుండెను. యవ్వనవతియై పార్వతి ఆట పాటలుమాని, సదా, శివపూజలలో నిమగ్నయై యుండెను. ఒకనాడు నారదుడరుదెంచి శివుడు హిమగిరిపై తపస్సుచేయుచున్న సంగతి మేనకా హిమవంతుల కెరిగించి, పార్వతిని గొనిపోయి, పరమశివుని పరిచర్యలకై వినియోగించెను. కన్యాపరిచర్య నిశ్చలతపస్సుకు ప్రతికూలమని అనుమానించియు నారదుని ప్రోద్బలమున జడదారిశంకరుడు పార్వతినితన పరిచర్యకు అంగీకరించెను.

ప్రతి దినము పార్వతిచెలులగు జయ విజయలతో శివునకు ప్రీతికరమగు పూజాద్రవ్యములు ఆ వనప్రాంతములందు సేకరించి అమితభక్తి వినయములతో సదాశివునకు పరిచర్యలొనర్చుచుండెను. కాలము గడచిన కొలది క్రమ క్రమముగా పార్వతిభక్తి ప్రణయముగా మారుచుండెను. స్థాణువువలెనుండు శంకరుడు పార్వతి మృదు మధుర వాక్కులకును, ఆమెసౌందర్యమునకును, సేవా వినయములకును- సంతసించి ఆమె కోరిన వరముల నొసంగుచుండెను. కాని ఆమె హావభావములకు చలింపడాయెను.

ఎన్ని వుపాయములు పన్నినను పరమేశ్వరుని చిత్తము చలింప నందున, నారదుని ప్రోద్బలముచే, ఇంద్రుడు, మన్మధుని కావించి శివునకు పార్వతియందు వలపు అంకురింపజేయుమని ప్రేరేపించెను. గృహస్థధర్మము ననుసరించి మేనకా హిమవంతులు, యవ్వనవతియగు పార్వతికి వివాహ ప్రయత్నములు సల్పుచుండిరి. పరమేశ్వరుడొకనాడు "నీవు కోరిన వరుడు నీకు లభించుగాక" యని పార్వతిని దీవించెను. ఆమె మనస్సులోని వరుడు ఆశంకరుడేయగుటచే తనకోరిక తప్పకఫలించునని ఆనందమును పట్టజాలక ఆడుచు పాడుచుండగా చెలులరుదెంచి తలిదండ్రులు ఆమెపెండ్లి సన్నాహములను చేయుచున్నారని తెలిపిరి. ఈమాటవినగనే ఆమెసఖులను చేరదీసి తాను ప్రేమించిన దివ్యమూర్తి ఆశివుడేయని తెలియజెప్పెను. ఎందరెందరో సుందరులైన రాజపుత్రులను పార్వతి నిరాకరించి తనమనస్సులోని మర్మమును తలిదండ్రుల కెరింగింపకుండుటచే, మేనకా హిమవంతులు చింతాక్రాంతులై తమ మనోవ్యాకులతను నారదున కెరింగించిరి. పూర్వకర్మము ననుసరించి స్త్రీకితగిన భర్తను పుట్టుకతోడనే భగవంతుడెప్పుడో నిర్ణయించి యుండుననియు, కాలము పరిపక్వముకానిదే ప్రయత్నములు కొనసాగవనియు నారదుడు వారి నోదార్చెను.



అకాలముగ మన్మధుడు వసంత ఋతువును సృష్టించెను. ఈవసంతాగమనముచే స్థాణువులుకూడ చిగుర్చుటకు మొదలిడెను. సర్వసన్నాహములతో రతీ మన్మధులు శివునిపై విజయ యాత్రకు బయలుదేరిరి. పార్వతి నూతనోత్సాహములతో పరిచర్యకు బయలుదేరెను. తపోవనమంతయు కిలకిల లాడుచుండెను. జీవకోటి యంతయు ఆనందమున శృంగార రసోత్సాహులై యుండిరి. వనమున వసించు తపస్వులుకూడ వికారములకు లోనైరి. కాని మన్మధుని సుమశరములు శంకరునియెడ నిష్ప్రయోజనములయ్యెను. ప్రయత్నవిఫలుడైన మన్మధుడు నిరుత్సాహము జెందక తగిన సమయమునకై వేచియుండెను. పార్వతి, పరిచర్యానంతరము ప్రేమపూర్వకముగ స్ఫటికమాలను పరమ తపస్సంపన్నుడగు మృత్యుంజయునకర్పించెను. తగినసమయ మని మన్మధుడు తన సమ్మోహనాస్త్రమును వింటసంధించెను. వెంటనే శివునకు చిత్తచాంచల్యము కలిగి, పార్వతిని సమీపించి, మోహావేశుడై ఆమెను తన కౌగిట చేర్చుకొనెను. కాని జితేంద్రియుడగు పరమేశ్వరుడు తనలోని వికారమును గ్రహించి, దివ్యదృష్టిచే కారణమరసి మహారుద్రుడై తన సమాధికి భంగమొనర్చిన మన్మధుని, ఫాలనేత్రముచే భస్మీపటలము గావించెను. ఆదృశ్యమును జూచి రతి మూర్ఛిల్లెను. తపోభంగమగుటచే శంకరు డచ్చోటు వదలిపోయెను. నాధుని కోల్పోయిన రతీదేవి భర్తృవియోగము భరింపలేక సహగమనోద్యుక్తయై యుండగా ఆకాశవాణి ఆమెను వారించి, బ్రహ్మశాపమువలన యిట్లుజరిగినదనియు, పార్వతీ పరమేశ్వరుల కల్యాణానంతరము మరల తనభర్త తనకు లభింపగలడనియు చెప్పెను.

పరమేశ్వరుడు యెడబాబు నోర్వలేక పార్వతి నానాటికి కృశించుచుండెను. తలిదండ్రులెంత ఓదార్చినను పార్వతి తనపట్టుదలవిడువలేదు. సామాన్య స్త్రీవలె పార్వతికూడ, పరమేశ్వరు డామెకు కలభ్య పురుషుడయ్యెనేయని, దుర్బలయై, ప్రాణత్యాగమే శరణ్యమని తలచెను. కాని కారణ జన్మయగు పార్వతి నావరించియున్న మాయాశక్తి ఆమెను విడచి ఆమెకు పూర్వజ్ఞానము కలుగజేసెను. తానే శక్తి స్వరూపిణి యనిగ్రహించి పార్వతి, పరమేశ్వరుని ప్రసన్నునిచేసుకొనుటకు తపస్సు తప్పవేరుపాయము లేదని, తలిదండ్రుల యనుజ్ఞబడసి, తన చెలులతో గౌరీశిఖరమున తపస్సు చేయుటకు బయలుదేరెను.

మహేశ్వరుడు మన్మథబాణములకు తాళలేక మరల తపస్సుచేయుట కళకుడైయుండ నారదు డరుదెంచి, పార్వతి పంచాగ్నిమధ్యమున తన కొరకై ఘోరతపస్సు చేయుచున్నదనియు, ఆ తపోగ్నిచే ముల్లోకములు దహింపనున్నవనియు ఎరిగించెను.

ఒకనాడొక బ్రహ్మచారి పార్వతి తపస్సుచేయు ఆశ్రమమునకుపచ్చెను పార్వతి సగౌరవముగా ఆహ్వానించి ఆ బ్రహ్మచారికి అతిథి మర్యాదలు గావించెను. కాని ఆ బ్రహ్మచారి చెలులవల్ల పార్వతి పరమేశ్వరుని పతినిగా బడయగోరి తపస్సు చేయుచున్నదని విని, శివనిందచేయ ప్రారంభించెను. ఆ శివనిందకు సహింపజాలక పార్వతి కోపముచే అచ్చోటు విడచి పోవ నుద్యుక్తయయ్యెను. బ్రహ్మచారివేషమున నున్న శంకరుడు, నిజరూపముతో బ్రత్యక్షమై పార్వతిని చేరదీసుకొనెను. మేనకా హిమవంతులు కన్యాదాతలగునట్లు ప్రసాదింపుమని పార్వతి వేడుకొనెను. అట్లేయగుగాక యని శివుడంతర్ధాన మయ్యెను.

శంకరుని యాదేశముచే సప్తఋషులు హిమవంతుని యొద్దకుబోయి సుముహూర్తంబు నిశ్చయము గావించిరి. పార్వతిని చెలులందరు పెండ్లి కూతురినిచేసి అలంకరించిరి. శంకరుడు నందివాహనుడై పెండ్లికి తర్లి వచ్చెను. బ్రహ్మదేవుడు పురోహితుడై శాస్త్రోక్తముగా పార్వతీపరమేశ్వరులకు వివాహము గావించెను. ముల్లోకములవారును పురాణదంపతుల వివాహములు చూచి ఆనందించిరి.

వివాహానంతరము పార్వతీ పరమేశ్వరులు ఆనందముగా వనవిహారము చేయుసమయమున రతీదేవి పతిభిక్ష పెట్టమని వేడుకొనెను. మహేశ్వరుడు మన్మథుని సజీవునిచేసెను. ఇంద్రాది దేవతలు ఆనందమున పుష్పవర్షము కురిపించిరి. దేవకన్యలు మంగళ గీతములు పాడిరి.

శుభం శుభం శుభం

# పార్వతీ కళ్యాణము

## పాటలు — పద్యాలు

ముత్తైదువలు:—

ఎంతో సంతసమౌగా - యాదినమెంతో శుభదినమౌగా
సుకుమారి కుమారిగ దొరకెనుగా
సంపంగి తలనూనియలంటి జవ్వాజి నలుగులు పూసి
చల్లనిపన్నీటిలోనా జలకము లాడించేనూ ॥ఎంతో॥
మానికములు మౌక్తికములు మందారములు పోసి
మంగళాంగి జయగౌరికి మనము మంగళహారతి పాడేమా ॥ఎం॥

ప్రమథగణము:— 2

శంభో జయచంద్ర మకుట జగదీశ గిరీశా ॥శం॥
వర యోగి సంతోషా పురగేశ గణభూషా
మృత్యుంజయ ముక్తిమయా పురహర జయ లోకేశా ॥శం॥

నారదుడు:—

ప్రేమ రూప శుభనామా విజితమనోజవిభో జగదీశ్వర
విహిత నుతగణా కరుణా భరణా ॥ప్రే॥
నీపదదాసుల నిరసనజేసే పాపాత్ములను ద్రుంపగారాదే
పరమ పురుష హేకరుణా భరణా ॥ప్రే॥

నారదుడు, పద్యం:— 4

తే॥ గీ॥ ప్రనవ గర్భముననను భావిఫలము పోల్కి
నణగియున్నది నీయందు సనమ శక్తి
బాల! యుచితమె చందురు బట్టుకోర్కె;
ప్రకృతి కనురూపమైన భావంబు బుట్టె॥

పార్వతి, చెలికత్తెలు:— 5

ఆడుదమా పాట పాడుదమా మనము
ఆనందవారాశి దేలుదమా కూడికతో గౌరివేడుకనందగ
గొబ్బిదేవతను గొల్చెదమా ॥ఆ॥
వరాల గొబ్బికి నివ్వాళుల సందింతమా సరోజమాలికలు
జనని మెడను వేయుదమా సంబరముల జేయుదమా ॥ఆ॥

సురాధికారిణిపై సుమరజమును జల్లుదమా
చరాచరాంబకు వింజామరులను వీచెదమా
కరంబులను మొగిడ్చి కావుమంచు వేడుదమా
వరాలొసంగమనుచు పదములపై వ్రాలుదమా
పరాకు దేవి యనుచు పల్కుదమా ॥ అ ॥

నారదుడు, పద్యం:—

మ॥ విలయోత్పాతక ధూమకేతు వొకడా
విర్భూతమయ్యెఁ ప్రభో !
నిలువఁ లేరిక యాదిశాధిపదవీ
నిర్వాహముఁ చాలు; దో
ర్బలదర్పంబున, తారకుండు భువనధ్వంసంబు
సాగించె మీ
వలనఁ గొన్న వరప్రభావముననే
వారింప నెవ్వారికో॥

బ్రహ్మ, పద్యం:— 7

తే. గీ. అరసి పాల్పోసి పెంచిన యర్భకుండు
దుష్టుడైనను మరి యెట్టి భ్రష్టుడైన
చంప తెగియించునే తల్లి జాలిమాలి
యిట్టి విపరీత ధర్మమెందేని గలదె?

పార్వతి:— 8

ప్రాణాధారుడ వీవె మానస చోరుడ వీవే ॥ప్రా॥
దీనులఁ బ్రోతువు నీవే త్రిజగన్నియంత వీవే
మానస చోరుడ వీవే ॥ప్రా॥
మధుర మధురము లాసల్ నామదిలో
కేళుల్ నలుపునుగా
మత్తుజల్లినా యభిలాషల్ నఁమారుని బారికి
త్రోయునుగా సుధలొలుకు నీచూపులు నాపై
సోకెడు నదృష్ట మెపుడో ॥మానస॥
పాద పద్మములె నమ్మితి మదిలో (నీ)
పార్వతినెటు బ్రోచేవో ॥ప్రా॥



పార్వతి, చెలులు:— 9

ఈదెన గన్గొనరే చెలులారా ఎన్ని సుమంబులాహా ॥ఈ॥
ఎంతెంతో సంతసమౌ స్వాంతమునఁ ॥ఈ॥
స్వామికిఁ ఈ వాసనపూవుల్ సరిపడవని
తుమ్మిపూలఁ వుమ్మెతపూలఁ బ్రీతిచెందును గాదే
పూవులన్ని దేశ దేవుని పూజకే గాదే ॥ఈ॥
నీ వెరుగుదు గాదే
స్వామి హితవుఁ నలుపగ వలదే

నారదుడు:—

ప్రణుతావనా హే దేవా ॥ప్ర॥
ఫాల లోచన భవ మోచనా ॥ప్ర॥
నన్నుతామర శరణంటిరా
కన్నతండ్రి మమ్ముఁ కరుణించరా
నిన్నుతెలియగా నే నెంతవాడరా
వన్నగేంద్ర భూష భావాతీతా ॥ప్ర॥

పార్వతి, పద్యం:— 11

తే. గీ. మమత లెడయని దాంపత్య మధుర వృత్తి
ముక్కు ముక్కున బుణుకుచు ముద్దు నెరపు
వులుగు జంటల బ్రతుకు మంజులనుగాదె
విరహసంతప్త మనుట జీవితముకంటె॥

రతి, మన్మధుడు, డ్యూయట్:— 12

ర॥ వడిగావడివడిగా నడుపుమా జీవనౌక, ప్రేమనౌక నాధా ॥వ॥
ప్రణయ సుధారస వాహినిలోనా
నడుపుమా జీవ నౌక, ప్రేమ నౌక
మ॥ ఈస్థాయింతా నామహిమే ప్రేమదేవతా పూజనమే ॥వ॥
ర॥ తెలియరు గానీ దేవతలైనా పూల శరాలకు బానిసలే
మ॥ ముల్లోకములా మురిపించేదీ కామసూత్రపరి పాలనమే॥

మన్మధుడు, పద్యం:— 13

చం॥ కులిశముచేత గాని పని కోమలచారుసరోజమల్లికా
లలిత లతాంత కాండపటలంబులనే నెరవేర్తు, మాధవుం

డెలమిసుమోత్సవంబు వెలయింప చలింపనిస్థాణువేనీయున్
వలపు తురంగలించి నతిపాదములన్ బడజేతుమిత్రహా॥

పార్వతి :— 14

స్వామినన్ కరుణించెనుగా జన్మసార్ధకమయ్యెనుగా ॥స్వా॥
వనిత నీ కోరినతడే వరుడు నీకని దీవించెనుగా
ఎంత పుణ్యమో ఎంత ధన్యనో ॥స్వా॥
నా మనోహరుడతడెగా నన్ను పరిణయమాడుగా
నోములన్ని పండెగా ప్రేమ నిండెనుగా॥ ॥స్వా॥

పార్వతి :— 15

కరుణగలిగెను నాఈశానా - నీచరణదాసిపైనా నేటికినీ ॥క॥
పలుకవేమినాపాలిదైవమా - అలుకబూనగా న్యాయమా
పలికెదరే సర్వజ్ఞుడవని నిను తెలియనేరవా నెలతెలమననే ॥క॥
శివమయమౌ నా జీవసాధమున శివుడవు ధవుడవై చెలగుమా
జీవన నటనము సలుపుమా - సలుపవా - పలుకుమా ॥క॥

జయ ,విజయ :— 16

భళి భళి యెంతటి మగవాసిన్ మది గోరితివో
పసరము నెక్కునా పాముల దాల్చునా
మసనము కాపురమగునా వినమున్ దినునా ॥భ॥
పరిణయమైనన్ యిక పల్కుదువో లేదొ చెలీ
పరవశమైతి వతని పల్కులు వినినంతటనే ॥భ॥
ఎంతటి భాగ్యమో ఈ పతి యబ్బుటల్
ఏనుగు తోలున్నదిగా యింక నేమి సఖీ ॥భ॥

నారదుడు, పద్యం :— 17

తే. గీ. చెఱకు పానకమాన నాశించు హృదయ
ముప్పునీటిని ద్రావంగనూహ గొనదు;
పూర్వ కర్మాను బద్ధమై పొసగుచుండు
భార్య కెనయైనభర్త యవార్య సరణి

నారదుడు:— 18

ప్రభో లోకనాధా - భక్తవత్సలా
శుభాకార శంభో - సోమశేఖరా ॥ప్ర॥



నీ స్వభావమేమో - నీ ప్రభావమేమో ॥ప్ర॥
నీ ప్రయత్నమేమో - యెవరికెఱుకరా ॥ప్ర॥

రతి, మన్మధుడు, డ్యూయట్ :— 19

రాగదోయి వసంత దేవా వేగ రావోయీ
రాగము చిలికే రస వారిధియై రంజిలురా
వన రాణీ - పిక వాణీ - అలి వేణీ
గైకొనుమానుమధనువూ - విరిశరాలుగొనుమా
గంధవడులాలోన దేలి కదలుమా మదనా
రాగదోయీ వసంత లీలా ఆడ రావోయీ
ఇదియేకాదా యిహపర సుఖమూ
సుఖమే కాదా జీవన ఫలము
రతియే కాదా జీవన సుఖము
మదనుడె కాదా రతి సుఖదాయీ
తకతక తధిగిణ తాళమానరీతినాడి
నడుపుమా మదనో ॥ రాగదోయి ॥ ॥రా॥

పార్వతి:— 20

ఏ దెసకేగితివో స్వామి ॥ఏ॥
ఈ నీ దాసికి యికేది తెరవో ॥ఏ॥
నీవే ప్రాపని నమ్మితిగాదే
నేరమున్నను సైపగరాదే
ఈ వియోగమున్ సహింపగలనా ॥ఏ॥

పార్వతి, పద్యం:— 21

తే. గీ. తరుణి నర పాలకులయందు దలపు చొఱదు
చిత్తమనిశంబు శివునందు చిక్కయుంట;
భర్త దుర్లభుడేని యీ భవమునందుఁ
బ్రాణబలి యిచ్చియైన నే పతిని బడతు

నారదుడు:— 22

శివ శివ శంభో గిరీశా చిదానంద రూపా
శివ హర కైలాసవిభో పాహి జగద్దీపా ॥శి॥
పరమేశ్వరుడవు సాక్షిస్వరూపుడవు నీవే
పరాశక్తి సహితుడవై ప్రపంచలీలన్ నెరపుదు

శివశక్తులు మీ యిరువురి చిద్విలాసముల నుతింప
శేషునకైనన్ భాషా ధీశునకైనన్ తరమా ॥శి॥

బ్రహ్మచారి:— 23

శివ మయమీ భువనమురా సదాశివుడే పరదైవమురా ॥శి॥
శివుడేమాధవ వాణీధవుల అవిరళబలమున కాధారుడురా
అన్నిటనుండి అంటకయుండే అతడే జగదాధారుడురా ॥శి॥
సదాశివ సంకల్పములేనిదె కదలదు యీజగమిసుమంతా
పరాశక్తినిపాత్రనుజేసి జరుపును ఈజగన్నాటకమంతా ॥శి॥

చెలికత్తెలు:— 25

గౌరి కల్యాణము గన రారే
కన్నుల పండువుగా మీరల్ ॥గౌ॥
మారుని జీరిన శూరాగ్రణికిన్
కూరిమి సతియగునే మా గౌరి ॥గౌ॥
నరసిజభవుడే మంత్రము చదువన్
శారద పాటలు పాడునుగా
హరియున్ సిరియున్ ఆత్మీయులుగా
దేవ దుందుభుల్ భోరుగొల్పగా
దివ్య సుమంబుల్ జల్లుల్ జల్లుల్‌గా
శివుడు పార్వతిని చేపట్టుసుగా ॥గౌ।

శివుడు, పార్వతి, డ్యూయట్:— 26

ఆహా వ్రతంబు సఫలంబాయే నాదు జన్మ సార్థకమాయే
నీలాబ్దములై లీలాగతినై విహరింతున్ మింటన్
చంచల గతినై రంగకేళిగతి నటియింతున్ మీపై
ప్రేమలొలికి మోము కదిపి ఆశాసుమాళి తావుల్...
నీలో నాలో వలపుల్ పూచే ప్రేమలేని జీవిబ్రతుకు...
వృధా భరంబై బాధించున్ లోకమంతా ప్రేమలదే...
జీవనమే ప్రేమా ॥అ॥

---

**FOR ARTISTIC PRINTING & BINDIN**

IN ENGLISH, TELUGU, MARATHI, HINDI Etc

# PIONEER PRESS,

**Printers, Publishers & Book-Binders,**

146, Kingsway, SECUNDERABAD.

అందమైన

ప్రశస్తమైన

అనేకరంగులలో

ఇంగ్లీషు, తెనుగు, మహారాష్ట్ర, హిందీ భాషలలో

అచ్చువేయబడును.

బైండింగుకూడా చేయబడును.

పైనీరుప్రెస్,

146 కింగ్సువే, సికింద్రాబాదు.

బ్రహ్మచారి:-




# TENALI RAMAKRISHNA

( IN TELUGU )

*Distributors For Nizam:*

## MODERN FILM CIRCUIT,

**154 KINGSWAY,**

**SECUNDERABAD.**

---

Edinburgh Printing Works, Secunderabad.